

## పాఠశాలకు లైబ్రరీ బుక్స్ వితరణ

రఘునాథపాలెం, నవంబర్ 4: ఖమ్మం నగరానికి చెందిన అస్థిత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని తాటాకుల తండా ప్రాథమిక పాఠశాలకు లైబ్రరీకి అవసరమైన పుస్తకాలను వితరణ చేశారు. విద్యార్థుల ఉన్నత చదువులకు అవసరమైన పుస్తకాలను వితరణ చేసిన ఫౌండేషన్ బాధ్యులను కాంప్లెక్స్ హెచ్ఎం పూల్‌చంద్ అభినందించారు. కాంప్లెక్స్ హెచ్ఎం పూల్‌చంద్, హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్ హనుమంతరావు, సీఆర్పీ జీ అనురాధ, అంగన్‌వాడీ టీచర్ షేక్ షాహెద, ఉపాధ్యాయులు విజయచందర్, కే అనిత తదితరులు పాల్గొన్నారు.


### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **పెద్దపాక అన్వేష్, వయస్సు** : 29సం||లు, తండ్రి: రమేష్, **వృత్తి** : ప్రైవేట్ ఉద్యోగి, **నివాసం** : ఇ.నెం. 5-5-189/240, సంభాని నగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 7రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి :**

ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామ పంచాయితీ పరిధిలో, జీళ్ళచెరువు రెన్యూ గ్రామ సర్వే నెంబర్లు పాసు పుస్తకం ప్రకారం 412ఈ/1, 412ఈ/2 (ల్యాండ్ కన్వర్షన్ ప్రకారం సర్వే నెం. 412/2, 412/3) **డాక్యుమెంట్ నెంబర్ : 6710/2022,** మిం.లే. ప్లాటు నెం.29 ఖాళీ స్థల విస్తీర్ణము : 125-00 చ||గ||=104.51 చ||మీ|| గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 34, **పడమర** : 30 అడుగు వెల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 30, **దక్షిణము** : ప్లాటు నెం.28.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం., సెల్ : 9848022542


## కొత్త ఓటర్లకు ఉన్న అవగాహన కూడా లేదు
### తుమ్మలపై మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ ఫైర్

### తుమ్మల ఉంటే సత్తుపల్లిలో.. లేదంటే హైదరాబాద్‌లో..
# ఏనాడైనా ఖమ్మం ప్రజల మధ్య ఉన్నావా..?

ఖమ్మం, నవంబర్ 4: తుమ్మల ఉంటే సత్తుపల్లిలో.. లేదంటే హైదరాబాద్‌లో ఉంటావు.. అంతే కానీ ఏనాడైనా ఖమ్మం ప్రజల మధ్య ఉన్నావా.. అని తుమ్మల నాగేశ్వరరావుపై మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఫైర్ అయ్యారు. శనివారం ఖమ్మం నగరం 53వ డివిజన్ నందు బెల్లం సుజాత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో నగరంలో అరాచక పరిపాలన జరిగిందని తుమ్మల వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇక్కడ అరాచకం జరిగిందో.. అభివృద్ధి జరిగిందో ప్రజలకే తెలుసునని అన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో గెలిచినా ఇక్కడ లేడు.. ఓడినా ఇక్కడ లేడని, ఉంటే హైదరాబాద్.. లేదంటే సత్తుపల్లి అని ఎద్దేవా చేశారు. నేటి వరకు మా కుటుంబం ఓడినా.. గెలిచినా ప్రజా జీవితంలో ఇక్కడే ఉన్నామని అన్నారు. కేసీఆర్ తుమ్మలను మంత్రి పదవి ఇస్తే.. బీఆర్ఎస్‌కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ నుంచి పోటీకి దిగావ్.. అని అన్నారు. నీకు కేవలం పదవీ వ్యామోహం తప్ప.. మీ 40 ఏళ్ల చరిత్రలో ఏనాడైనా ప్రజా సమస్యలపై పోరాడిన సందర్భాలు ఉన్నాయా.. అని ప్రశ్నించారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారికి ఉన్న అవగాహన 40 ఏళ్ల రాజకీయ అనుభం ఉన్న చెప్పుకుంటున్న ఘనుడికి లేకపోవడం విచారకరమని అన్నారు. బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణ చుసి తట్టుకోలేకే విచక్షణా రహితంగా మాట్లాడుతున్నాడని, ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేస్తున్నాడని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ నాగభూషణం, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, బోడెపుడి వీరయ్య బాబు, అవిరినేని శేషయ్య, ఆళ్ళ సాంబశివరావు, పోట్ల శ్రీకాంత్, బత్తుల మురళీ, తాళ్లూరి దిలీప్ దరి, గుప్తా, మేకల సుగుణ రావు, స్వరూపరాణి ఉన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



బీఆర్ఎస్‌లో చేరుతున్న కార్యకర్తలు

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

ఖమ్మం నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రోజు రోజుకు బీఆర్ఎస్‌లో చేరికలు పెరుగుతున్నవి. అభివృద్ధి పథకాలకు ఆకర్షితులవుతున్న ప్రజలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఖమ్మం నగరం 30వ డివిజన్ నాయకుడు ముక్కాల రాజేశ్ అధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్ సమక్షంలో శనివారం వారంతా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో వీరు(వినయ్), రాయల వెంకన్న, కన్నెగంటి మణిదీప్, ఎం స్వరాజ్, పొడకంటి అరవింద్, పొన్నం కిట్టు, జావేద్, బాచి, వినయ్, సోమేష్, సాయి చరణ్, ఉదయ్,చింటు, అజయ్, సాయి కుమార్, తరుణ్, సందీప్, వరుణ్, వంశీ, వర్ధన్, భారత్, సాయి, మల్లి, పృథ్వీ, సతీష్, వినయ్, హరీష్, గౌతమ్, అర్జున్, రాజు, నాగరాజు, మున్నా, ఫణి, రవి, శ్రీకాంత్, సాయికిరణ్, విజయ్, జగదీష్, దుర్గా, రాము, సుమన్, ప్రితం, రితీష్ ఉన్నారు.

రఘునాథపాలెం మండలం మంగ్యాతండా ఉప సర్పంచ్ సుశీల, 1, 6వ వార్డు సభ్యులు సరోజ, మంగమ్మ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి అజయ్‌కుమార్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. మండల అధ్యక్షుడు వీరు నాయక్, రమేష్, నాగేశ్వరరావు, సక్రు, రవి, ఈరు, రాజు, కిషన్ తదితరులు ఉన్నారు.

మండలంలోని శివాయిగూడెం సర్పంచ్ చెరుకూరి ప్రదీప్, టి.లాలు, బి.నంద, జి బాలాజీ, బి.రాందాస్, బి.సైదా, ఎం.లాల్ సింగ్, బి.నాగులు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి 30 కుటుంబాలు బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. బానోత్ దశరథ్, బానోత్ దేవి, బానోత్ వెంకట్‌రాం, బానోత్ ఉదయ్, బానోత్ రమేశ్, బానోత్ లాలూ, భూక్యా నాగేశ్వరరావు, బానోత్ రవి, బానోత్ వీరన్న, వాంకుడోత్ ఉపేందర్, బానోత్ దేవేందర్, బోడా అచ్చాలి, బానోత్ బద్దు, బానోత్ రాంకోటి బావొత్ సానా, మూడ్ మంగ్తి, గుగులోత్ విజయ, బానోత్ రాందాస్, బానోత్ రవి, బానోత్ సరోజ, బానోత్ ఘూంల్లి ఉన్నారు. మద్దినేని వెంకటరమణ, మండల అధ్యక్షుడు వీరునాయక్, పగడాల నాగరాజు, వెంకటేశ్వర్లు, రామారావు, కోటేశ్వరరావు ఉన్నారు.

27వ డివిజన్ నుంచి మాజీ కార్పొరేటర్ పాలడుగు పాపారావు, డివిజన్ నాయకుడు వల్లూరి తిరుపతిరావు అధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి సంతోష్, రాగవయ్య, సాంబశివరావు, వీరు, గోపి, రామకృష్ణ, గణేష్, రమణ, అభి, పండు, తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి అజయ్ కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. సింగు శ్రీను, పల్లి ఉపేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు

ఖమ్మం నగరం 9వ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు పోదిల నాగరాజుతో పాటు వారి అనుచరులు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాగరాజు గతంలో బీజేపీ తరుపున కార్పొరేటర్‌గా పోటీ చేసి అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఎన్నికల్లో అజయ్‌ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.


### మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**PLOT FOR SALE**



★ఖమ్మం కొత్త కలెక్టరేట్‌కు అతి సమీపంలో వైరా రోడ్డుకు దగ్గరగా 3 రోడ్లు కలిగిన 800 గజాల స్థలం (4x200=800) అమ్మబడును. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★ఖమ్మం శ్రీశ్రీ సర్కిల్ దగ్గర మెయిన్ రోడ్డుకు 5వ బిట్ కమర్షియల్ ప్లాట్ 400 గజాలు అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర|| సెల్ : 95020 77104
KMM

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

**HMDA అప్రూవ్డ్ ప్లాట్లు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**

jobs Apply Now!

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## నిరంతర సాధనే లక్ష్యాన్ని చేరువ చేస్తుంది

ఖమ్మం లీగల్, నవంబర్ 4: జూనియర్ న్యాయవాదులు నిరంతరం సాధన ద్వారానే లక్ష్యాన్ని సాధించవచ్చని కుటుంబ న్యాయస్థాన న్యాయమూర్తి అర్చనాకుమారి అన్నారు. శనివారం న్యాయసేవా సదన్‌లో జూనియర్ న్యాయవాదులకు చట్టాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పరిస్థితులను, వ్యక్తులను యథాతథంగా ఒప్పుకొని తమకు తాము సమయం కేటాయించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయసేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జావేద్ పాషా మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వ పద్ధతిలో కేసుల పరిష్కార ప్రక్రియను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిన న్యాయవాదులు



కేటీఆర్‌కు జ్ఞాపిక బహూకరిస్తున్న న్యాయవాదులు

ఖమ్మం లీగల్, నవంబర్ 4: హైదరాబాద్ జలవిహార్‌లో శనివారం జరిగిన బీఆర్ఎస్ న్యాయవాదుల సమ్మేళనానికి బీఆర్ఎస్ లీగల్‌సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు ఆధ్వర్యంలో ఖమ్మం న్యాయవాదులు తరలి వెళ్లారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి కేటీఆర్‌కు తన చిత్రపటాన్ని బహూకరించి న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో న్యాయవాదులందరూ బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపిస్తారని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవ్వడానికి న్యాయవాదులుగా కృషి చేస్తామన్నారు. ఖమ్మం న్యాయవాదులు అమీర్‌ఖాన్, క్రాంతికుమార్, ముక్తేశ్వరరావు, రెంటాల ఆనంద్, రామ్మూర్తి, టి.వెంకటరామారావు, మందా రెడ్డయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం.. ముగ్గురిపై కేసు

మామిళ్లగూడెం, నవంబర్ 4: నగరంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ స్టేషన్-1 సీఐ కె.రాజు తెలిపారు. శనివారం నగరంలోని వైఎస్ఆర్ కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్, అగ్రహారం గేట్, బల్లేపల్లి ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించగా ముగ్గురిని తనిఖీ చేయగా అక్రమ మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. మద్యం, స్కూటర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అక్రమ మద్యం నిల్వ చేస్తే 8712658841, టోల్ ఫ్రీ 18004252523 కు తెలియజేయాలని సూచించారు.

## బీచ్ వాలీబాల్, స్క్వాష్ ఎంపికలు

ఖమ్మం సిటీ, నవంబర్ 4: ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అండర్- 14, 17 విభాగాల్లో బాలబాలికల బీచ్ వాలీబాల్, స్క్వాష్ ఎంపికల పోటీలు శనివారం ఖమ్మంలోని పటేల్ స్టేడియంలో జరిగాయి. మొత్తం 40 మంది క్రీడాకారులు పాల్గొనగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీలను జిల్లా పాఠశాల క్రీడా కార్యదర్శి కే నరసింహమూర్తి, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ, సీనియర్ క్రీడాకారుడు నాగరాజు, పీఈటీలు జీ సైదేశ్వరరావు, ఏ కృష్ణ, వీర రాఘవయ్య, నాగుల్‌మీరా, రాము, అన్నపూర్ణ, హర్షిత, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

బీచ్ వాలీబాల్ అండర్-17 బాలబాలికలు:- ఎం దినేష్, బీ రూపు, డీ సాయిరాం, కే అజయ్‌కుమార్, అంబిక, ప్రసన్నకుమారి, శుభాంగి, ఆకృతి.

బీచ్ వాలీబాల్ అండర్-14 బాలబాలికలు:- వీ వినయ్‌వర్మ, జీ విష్ణువర్ధన్, టీ రఘురాం, బీ చైతన్య, ఎస్‌డీ అర్షద్, జీ హర్షిణి, ఎస్‌డీ అర్లెయ, బీ కీర్తన.

స్క్వాష్‌కు ఎంపికైన క్రీడాకారులు:- వీ జితేందర్, శశిందర్, కే అనిల్.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు



సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616